క్లుప్తంగా

నేడు కూకట్లపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి గ్రామం లో గురువారం సాయంత్రం గడగపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్నట్లు మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

నేటి నుంచి గ్రామ సభలు

కారంచేడు: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2021–22 సంవత్సరాల్లో జరిగిన పనులు, నిధుల వినియోగంపై ఈ నెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే సోషల్ ఆడిట్‌లపై ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆర్. రమేష్‌బాబు తెలిపారు. పనులు, నిధుల వంటి అన్ని విషయాలపై సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సామాజిక తనిఖీలు పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 23వ తేదీన నాయుడువారిపాలెం, ఆదిపూడి, స్వర్ణపాలెం, యర్రంవారిపాలెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. 24వ తేదీన కొడవలివారి పాలెం, జరుబులువారిపాలెంలో, 25వ తేదీన కేశవరప్పాడు, తిమిడెదపాడు, పోతినవారి పాలెం గ్రామాల్లో, 26వ తేదీన స్వర్ణ, రంగప్పనాయుడువారిపాలెం, 27వ తేదీన కుంకలమర్రు, కారంచేడు, దగ్గుబాడు గ్రామాల్లో సభలు జరుగుతాయన్నారు. ఏపీఓ ప్రదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

6,7,8 తరగతుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బల్లికురవ: బడి బయట ఉన్న బాలికల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయాల్లో 2023–24 విద్యా సంవత్సరానికి, 7,8 తరగతుల్లో మిగిలిన సీట్లలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని బల్లికురవ కేజీబీవీ ప్రిన్సిపాల్ కె. సరళ కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 27 నుంచి నుంచి ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కారంచేడు: మండలంలోని జరుబులవారి పాలెం గ్రామస్తులకు తాగునీటి కష్టాలు తీరనున్నాయి. గత కొన్ని రోజులుగా గ్రామంలో వాటర్ ప్లాంట్ పునః నిర్మాణంలో ఉండటంతో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. గ్రామంలో గతంలో డక్కన్ టుబాకో కంపెనీ సహకారంతో తాగునీటి కోసం వాటర్ ప్లాంట్‌ను నిర్మాణం చేపట్టారు. సర్పంచ్ మాదాసు కుమారి సహకారంతో పూర్తి మరమ్మత్తుల అనంతరం బుధవారం ప్లాంట్‌ను ప్రారంభించారు. ఉగాది పండగ సందర్భంగా ప్లాంట్‌ను ప్రారంభించడంతో పాటు, ప్రతి ఇంటికీ ఒక వాటర్ బబుల్‌ను ఉచితంగా అందించామని తెలిపారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం


నాగమ్మ (ఫైల్)

అద్దంకి రూరల్: రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో బుధవారం నేత్రదానం నిర్వహించారు. క్లబ్ సభ్యుడు కూరపాటి వంశీకృష్ణ అమ్మమ్మ మలాదినాగమ్మ మంగళవారం మృతి చెందింది. వంశీకృష్ణ వారి అమ్మ రమణమ్మ అనుమతితో గుంటూరు శంకర నేత్రాలయం డాక్టర్ అపర్ణ మృతురాలి నేత్రాలను సేకరించారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళీ కృష్ణ, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, గోరంట్ల పేరయ్య, కొవి సీతయ్య, మన్నం త్రిమూర్తులు, కిరణ్ పాల్గొన్నారు.

ముగిసిన గంధ మహోత్సవం

కనిగిరి రూరల్: హజరత్ సయ్యద్ బాదుషా పాశ్చాహుస్సేనీ గంధ మహోత్సవం బుధవారంతో ముగిసింది. మంగళవారం రాత్రి నుంచి ప్రారంభమైన ఉరుసు కార్యక్రమాలు బుధవారం రాత్రి వరకు జరిగాయి. పాశ్చాహుస్సేనీ 125వ గంధం సందర్భంగా దర్గా వద్దకు కుల, మత, వర్గాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. మొక్కుబడులు ఉన్నవారు ఎంతో భక్తి శ్రద్ధలతో పూల్ చాదర్, గలఫ్‌లను ఉంచి మొక్కులను తీర్చుకున్నారు. రాత్రికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున 4 గంటలకు హజరత్ గంధాన్ని మేళతాళాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగించి దర్గా వద్దకు తీసుకువచ్చారు. ఎంతో నియమ నిష్టలతో భక్తులు స్వామి గంధాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అందించిన నైవేద్యాన్ని, పూల్ చాదర్(పూజా వస్త్రాన్ని), గంధాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు హజరత్ దర్గాకు సమర్పించారు. సీఐ బి.పాపారావు, పర్యవేక్షణలో ఎస్సై దాసరి ఆధ్వర్యంలో పోలీసులు భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ దంపతులు, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్ దంపతులు, డాక్టర్ రసూల్ దంపతులు, మాజీ ఎంపీటీసీ జిలానీ, కోఆప్షన్ సభ్యుడు చింతం శ్రీను, మాజీ వార్డు సభ్యుడు సయ్యద్ రసూల్, కె.పెద్దన్న, మాజీ ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, పి అరుణోదర్, ఎస్‌కే మన్సూర్, మున్నా, ద్రోణాదుల చెంచులు, ఎల్‌ఐసీ నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


బల్లికురవ: కేవీ పాలెం ప్రతిష్టలో భాగంగా జలాధివాసంలో పాల్గొన్న భక్తులు


శింగరకొండ దేవస్థానంలో పంచాగ శ్రవణం చేస్తున్న గుంటూరు వెంకట సుబ్బరాయ శాస్త్రి


వేటపాలెం: మహాలక్ష్మమ్మకి పూజలు చేస్తున్న మహిళలు


మార్టూరు: కోదండ రామాలయంలో పూజలు

భక్తి శ్రద్ధలతో ఉగాది వేడుకలు


యద్దనపూడి: పంచాగ శ్రవణం చేస్తున్న నారాయణం శ్రీనివాసాచార్యులు


పర్చూరు: పంచాంగ శ్రవణం చేస్తున్న శ్రీ పుచ్చా సూర్యనారాయణ


చందలూరులో పంచాంగ శ్రవణం చేస్తున్న వేద పండితులు


కారంచేడులో పెదజబూరు శివాలయంలో ప్రత్యేక పూజల్లో భక్తులు


చీరాల: ఉత్సవ మూర్తులను ఊరేగిస్తున్న దృశ్యం

వేటపాలెం: ఉగాది పర్వదినాన్ని బుధవారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్‌లో గల వెంకటేశ్వరస్వామి దేవాలయం, శంభులింగేశ్వర స్వామి దేవస్థానం, బోగలింగేశ్వర స్వామి దేవాలయం, చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆనుమల్లిపేటలోని మహాలక్ష్మమ్మ మందిరం వద్ద ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించారు. పురోహిత అర్చక పూజారులు రంగవజుల కృష్ణమోహన్, శ్రీరామమూర్తి, పోన్నూరు సదాశివకుమార్, రావూరి ఫణిశర్మ, అఖిల్‌కుమార్, అలహరి శేష, అలహరి శేషు, అళహరి జనార్దన్‌ను సత్కరించారు. ప్రత్తి వెంకట సుబ్బారావు, చుండూరు నాగంజనేయులు, దుడ్డు ఉమామహేశ్వర రావు, చుండూరు వినోద్, కృష్ణ, రంగ నాయకులు, విద్యా సాగరరావు సత్యశంకర్ పాల్గొన్నారు.

చినగంజాం: శోభకృత్ నామ సంవత్సరం కొత్త సంవత్సరాది ఉగాది పండగను మండలంలోని ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడిని స్వీకరించారు. స్థానిక భావన్నారాయణ స్వామి దేవాలయంలో భావన్నారాయణునికి అష్టోత్తర స్నపన తిరుమంజనం, ఆలయ అర్చకులు ఏఎంఎల్ నరసింహాచార్యుల ఆధ్వర్యంలో అభిషేకాలు జరిగాయి. సాయంత్రం స్వామి వారికి ఊంజలసేవ అనంతరం నరసింహాచార్యులు పంచాంగ శ్రవణం నిర్వహించారు.

బల్లికురవ: శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలు బుధవారం మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఉదయం ఉగాది పచ్చడితో ప్రారంభమైన వేడుకలు సాయంత్రం పంచాంగ శ్రవణంతో ముగిశాయి. పంటలు, ఆదాయ, వ్యయాలు ఎలా ఉంటాయని తెలుసుకున్నారు. అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం, కొండాయపాలెం, కొణిదెన, వైదన గ్రామాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కారంచేడు: వేకువ జాము నుండి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కారంచేడు, స్వర్ణ, కుంకలమర్రు, దగ్గుబాడు, ఆదిపూడి గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు భక్తులతో పూజలు చేయించి తీర్థ, ప్రసాదాలతో పాటు షడ్రుచులతో కూడాని ఉగాది పచ్చడిని అందించారు.

బల్లికురవ: మండలంలోని కొమ్మినేనివారి పాలెం గ్రామంలో పోలేరమ్మ ఆలయ ప్రతిష్టలో భాగంగా శైవాగమన పండితులు గూడూరు మోహనశర్మ బృందంచే బుధవారం ఉదయం యాగశాల ప్రవేశం చేపట్టారు. సాయంత్రం చండీ పారాయణం చేపట్టారు. బంధుమిత్రుల రాకతో ప్రతి ఇంటా పండగ వాతావరణం నెలకొంది.

జె. పంగులూరు: మండల పరిధిలోని చందలూరు చెన్నకేశస్వామి వారి దేవస్థానంలో బుధవారం ప్రముఖ వేద పండితులు శ్రీ మాన్ మాచిరాజు వేణుగోపాల్‌చే పంచాంగ శ్రవణం జరిగింది. ముందుగా చెన్నకేశస్వామి వారికి ఆలయ పూజారి రఘునాథాచార్యులు, ఆలయ చైర్మన్ యడవల్లి నాగేశ్వరావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులచే పంచాంగ శ్రవణం చేశారు.

మార్టూరు: ఉదయం నుంచే భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్టూరు, వలపర్ల, కోలలపూడి, రాజుపాలెం తదితర గ్రామాల్లో ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు. కోలలపూడి శ్రీ కోదండ రామాలయంలో భక్తులు అభిషేకాలు జరిగాయి.

యద్దనపూడి: శోభకృతునామ సంవత్సర ఉగాది వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. యద్దనపూడిలోని రామలింగేశ్వరస్వామి, వెంకటేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాలు, జాగర్లమూడిలోని కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, అనంతవరంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. పూనూరులోని వేణుగోపాలస్వామి ,చింతపల్లిపాడులోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి దేవస్థానంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు.

అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ దేవస్థానంలోని క్షేత్రపాలకుడు కొండపై వెంచేసి వున్న లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో, ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకట సుబ్బరాయ శాస్త్రిచే పంచాంగ శ్రవణం చేయించారు. ఈవోలు నాగిరెడ్డి, సుభద్ర, పాలక మండలి సభ్యులు కోట శ్రీనివాసకుమార్, ఎస్. కొండలు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల అర్బన్: పేరాలలో వేంచేసియున్న శ్రీ మదనగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉగాది పండుగ సందర్భంగా రుక్మిణి సత్యభామ సమేత మదనగోపాలస్వామి ఉత్సవ మూర్తులను పట్టణంలో ఊరేగించారు. అర్చకులు ఆర్‌వీ రంగాచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాదం అందించారు. కార్యక్రమాలను దేవాదాయ శాఖ ఈఓ జి.వి.ఎల్ కుమార్ పర్యవేక్షించారు.

పర్చూరు: గ్రామంలో వేంచేసియున్న శ్రీ త్రివిక్రమస్వామి ఆలయంలో బుధవారం భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు శ్రీ పుచ్చా సూర్యనారాయణ చే పంచాంగ శ్రవణము కార్యక్రమం జరిగింది. 5 గంటలకు నైమిశారణ్య పీఠాధిపతులు హిందూ ధార్మిక సంస్థ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామిచే శ్రీ త్రివిక్రమ తత్వ రహస్యం గూరించి ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈఓ నాగయ్య, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా గొట్టిపాటి హనుమంతురావు వర్ధంతి


గొట్టిపాటి హనుమంతురావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న గొట్టిపాటి భరత్

యద్దనపూడి: మహోన్నతమైన వ్యక్తి మాజీ పౌరసరఫరాల శాఖ మంత్రి గొట్టిపాటి హనుమంతురావు అని పలువురు వక్తలు కొనియాడారు. 26 వ వర్ధంతిని వైఎస్సార్ సీపీ నాయకుడు రావూరి వేణుబాబు ఆధ్వర్యంలో బుధవారం యద్దనపూడిలో ఘనంగా నిర్వహించారు. గొట్టిపాటి భరత్ పాల్గొని హనుమంతురావు ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని గొట్టిపాటి హనుమంతురావు విగ్రహానికి పూలమాలలు వేశారు. భరత్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి సంతమాగులూరు సమితి అధ్యక్షునిగా, శాసనసభ్యునిగా, జెడ్పీచైర్మన్‌గా, రాష్ట్ర మంత్రిగా పనిచేసి ప్రజలచే మన్ననలు పొందిన మహోన్నతమైన వ్యక్తిగా పేరుగాంచారన్నారు. జెడ్పీటీసీ చుండి లక్ష్మీ నారాయణమ్మ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ముప్వల రాంబాబు, సర్పంచ్ వల్లేరు రేణుక బాలకోటేశ్వరావు, అంకినీడు, నల్లపునేని వీరేంద్ర, కోడూరి నాగరాజు, తూబాటి వెంకటేష్, మారెళ్ల శ్రీధర్, గొట్టిపాటి రవి, జాగర్లమూడి సుబ్బారావు, బోడపాటి కృష్ణ, ఎస్. వేణు, లక్ష్మయ్య, దుగ్గినేని కోటేశ్వరావు, బత్తుల ఆంజనేయప్రసాద్, జంపాని కోటేశ్వరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు పింఛన్ల అందజేత


పింఛన్లు అందజేస్తున్న డాక్టర్ బాబురావు

చీరాల రూరల్: ప్రేమ హార్ట్ అండ్ డయాబెటిస్ హాస్పిటల్ అధినేత, రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ విస్లర్ల బాబురావు, జాయ్ క్లబ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జాన్‌పేటలోలోని సెయింట్ జాన్స్ ప్యారిష్ చర్చి ఆవరణలో 12 మంది నిరుపేద వృద్ధులకు ఒక్కోరికి రూ. 500 చొప్పున పింఛన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడారు. సామాజిక బాధ్యతగా తాను నిరుపేద వృద్ధులకు ప్రతినెలా మందుల ఖర్చుల కోసం చిరు సాయాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. అలానే ఈ 12 మంది వృద్ధుల్లో ఎవరికైనా అనారోగ్యంగా ఉన్నట్లయితే తమ ఆస్పత్రికి వచ్చి ఉచితంగా వైద్య సేవలు పొందుకోవచ్చునని సూచించారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు, బీపీ, షుగరు వంటి వ్యాధులు ఉన్నట్టయితే తప్పని సరిగా ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోచ్చని చెప్పారు. రోటరీ క్లబ్ తరఫున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాయ్ క్లబ్ ఫ్రెండ్స్ ప్రతినిధులు కందుల రవికుమార్, కనపర్తి బజ్జిబాబు, చెల్లి సురేంద్రబాబు, నలతోటి సురేష్, బొల్లాపల్లి అనిల్ కుమార్, బొల్లాపల్లి సుబ్బారావు, గుండాల నాగేశ్వరరావు, ఐనంపూడి కోటేశ్వరరావు, చింటు పాల్గొన్నారు.

శింగరకొండలో నూతన భవనాలు ప్రారంభం


వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన దాతలు

అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ క్షేత్రంలో నూతనంగా నిర్మాణాలు చేపట్టిన వాణిజ్య సముదాయాలను, పరిపాలన కార్యాలయాన్ని దాతలు బుధవారం ప్రారంభించారు. పరిపాలన కార్యాలయాన్ని దాతలు శిద్యాద వెంకటేశ్వరరావు, సూర్యకుమారి కుటుంబ సభ్యులు, వాణిజ్య సముదాయాన్ని దాతలు ఒంటిపులి ఆంజనేయులు, డేరంగుల వెంకటేశ్వర్లు, బండారు వెంకటేశ్వర్లు, కంచపు శ్రీనివాసరావు ప్రాంభించారు. ఈవో సుభద్ర, ధర్మకర్తల మండలి చైర్మన్ కోట శ్రీనివాసకుమార్, పాలకమండలి సభ్యులు జమ్మలమడక రమాదేవి, హనుమంతరావు కుందుర్తి రజనిరాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తారు

అద్దంకి రూరల్: శోభకృత్ నామ సంవత్సరం ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా జీవిస్తారని గుంటూరు సుబ్బయ్య శాస్త్రి వివరించారు. ఉగాది సందర్భంగా అద్దంకి సీమబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక షిర్డీ సాయి బాబ మందిరంలో గుంటూరు సుబ్బయ్య శాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు. వర్షాలు సకాలంలో కురవటంతో రైతులకు పాడిపంటలతో విరాజిల్లుతారని, అన్ని రాశులవారికి ఆదాయ, వ్యయాలను తెలిపారు. అనంతరం సుబ్బయ్య శాస్త్రిని బ్రాహ్మణ సంఘ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సీమ బ్రాహ్మణ సంఘ అధ్యకుడు జమ్మలమడుగు హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి ఇవీ శివప్రసాద్, కోశాధికారి ఇసుకపల్లి నాగరాజు, గౌరవాధ్యక్షుడు ధర్మవరపు శ్రావణ్‌కుమార్, వెంకటరత్నం, వామరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి


కబడ్డీ మ్యాచ్‌లో తలపడుతున్న క్రీడాకారులు


కబడ్డీ మ్యాట్‌ను ప్రారంభిస్తున్న గల్లా రామచంద్రరావు, అసోసియేషన్ సభ్యులు

చినగంజాం: ఉమ్మడి ప్రకాశం జిల్లా కబడ్డీ క్రీడాకారుల కోసం ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానని శ్రీ భ్రమర టౌన్ షిప్ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావు అన్నారు. మ్యాట్‌పై శిక్షణ పొందేందుకు రూ. 3 లక్షలు విలువైన మ్యాట్‌ను జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు అందజేసే కార్యక్రమాన్ని బుధవారం రాత్రి చినగంజాం ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీ ఆవరణలో నిర్వహించారు. జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, డీఎస్పీ అన్ను వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ప్రకాశం జిల్లాలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీలో సత్తా చూపించ గలిగిన క్రీడాకారులున్నారని, ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రకాశం జిల్లా కబడ్డీ జట్టు ప్రతిభ కనబరచారన్నారు. జిల్లాలో క్రీడాకారులకు తగినట్లుగానే కబడ్డీని నేర్పగలిగిన కోచ్‌లు కూడా ఉన్నారని, క్రీడాకారులు మరింత మంది జిల్లా నుంచి తయారు కావాలని, జిల్లా పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలన్నారు. ప్రస్తుతం 20 కోట్ల మంది కబడ్డీని ఆసక్తిగా తిలకిస్తున్నారని, వారంతా జిల్లాలో తయారైన క్రీడాకారుల ఆటను కూడా చూడాలనే ఉద్దేశంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులుగా శిక్షణ పొందాలన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద కబడ్డీ మ్యాట్‌ను తొలిసారిగా జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు సమకూర్చిన ఆయనకు అందరూ ధన్యవాదాలు తెలియజేశారు. రామచంద్రరావును కబడ్డీ అసోసియేషన్ వారు కబడ్డీ మ్యాట్‌ను ప్రారంభించగా నిర్వాహకులు క్రీడాకారులచే ప్రదర్శన మ్యాచ్‌ను ఆడించారు. జిల్లా కబడ్డీ అసోసియేన్ అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు, జిల్లా కబడ్డీ మాజీ కార్యదర్శి శిఖరం రాంబాబు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. రామచంద్రరావు, వైస్ ప్రెసిడెంట్ శిరిగిరి రంగారావు, కార్పొరేటర్ ఈదర సురేష్ బాబు, చెరుకూరి పుల్లయ్య, నరేష్, దాసరి రమేష్, అంతర్జాతీయ క్రీడాకారుడు మరపాల గిరిబాబు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు నాగాంజనేయులు, శివ, ఉమామహేశ్వరరావు, జాతీయ, అంతర్జాతీయ, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

పంగులూరులో వైద్య శిబిరం రేపు

జె.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు పెద్ద బడిలో ఈ నెల 24 వ తేదిన ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బుధవారం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం ఇంకొల్లు సురక్ష హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులు, షుగరు, బీపీ వ్యాధులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని.. ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఆర్‌సీఎం ఆధ్వర్యంలో శిలువ ర్యాలీ


శిలువను మోస్తున్న ఫాదర్ ఏసురత్నం

చీరాల రూరల్ : గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని బుధవారం స్థానిక మరియమ్మపేటలోని రోమన్ కేథలిక్ మిషన్ (ఆర్‌సీఎం) చర్చి ఆధ్వర్యంలో శిలువ ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవ విశ్వాసులు ఫాదర్ ఏసురత్నం ఆధ్వర్యంలో కారంచేడులోని ఆర్‌సీఎం చర్చి వరకు కాలి నడకతో శిలువను మోసుకుంటూ దేవుని గీతాలాపన చేస్తు ర్యాలీ సాగించారు. క్రీస్తును ఆరాధించాలని చెప్పారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విశ్వాసులు, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడండి


మొక్కలు నాటుతున్న రోటరీ క్లబ్ సభ్యులు

అద్దంకి రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఉగాది పండగ సందర్భంగా వృక్ష ప్రేమికుడు మన్నం త్రిమూర్తులు, రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో వేప, రావిమొక్కలు నాటారు. ఈ సందర్భంగా సందిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ వృక్షాలు మానవ మనుగడకు ఎంతో అవసరమన్నారు. క్లబ్ సెక్రటరీ చిన్ని మురళీకృష్ణ, కోశాధికారి తమ్మన శ్రీనివాస రావు, రోటరీ సభ్యులు చప్పిడి వీరయ్య, శేషారెడ్డి, ఆర్టీసీ డీయంటీ రామ్మోహన రావు, సిబ్బంది పాల్గొన్నారు.